## విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.08-08-2019న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు

1/2- 14వ ఆర్థిక సంఘం ద్వారా పెర్ఫార్మన్స్ గ్రాంట్ క్రింద నిధులు పొందుటకు అమలు చేయవలసిన మూడు నిబంధనలలో సర్వీస్ లెవెల్ బెంచ్ మార్కింగ్ ఒకటి. డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు వారి Lr.No.14376/2015/B4, ది.14-06-2019 నందు 4 సర్వీస్ సెక్టారులకు సంబంధించి అనగా Water Supply, Sewage Management, Solid Waste Management & Storm Water Drainage sector లలో 2019-20 సంవత్సరమునకు లక్ష్యములు (Targets) నిర్ణయించుకొని సదరు Service Level Benchmarks ను కౌన్సిల్ వారి ఆమోదము పిదప, జిల్లా గెజిట్ లో ప్రచురించి, గెజిట్ ప్రతిని పంపవలసినదిగా కోరియున్నారు.

సదరు ఆదేశముల ప్రకారం, 4 సర్వీస్ సెక్టారులలో పూర్తి చేయవలసిన లక్ష్యములను అనగా Service Level Standards – Notification format (2019-20) ను తయారు చేయడమైనది. వాటిని కౌన్సిల్ వారి ఆమోదము పొందుటకుగాను, పిదప జిల్లా గెజిట్ లో ప్రచురించి డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు వారికి పంపుటకు గాను, కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచిన ఆఫీస్ వారి సూచన చదవడమైనది.

(Rc.CDB-141490/2015)

2/3- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు G.O.Rt.No.88, dt.07-02-2019 MA&UD (G1) Department ద్వారా రాష్ట్రములో UNDER GROUND DRAINAGE (U.G.D) SYSTEM వాడుకలో ఉన్న అన్ని అర్బన్ లోకల్ బాడీస్ లో గల ఆయా విభాగములలో పని చేయుచున్న వర్కర్లను సెమి స్కిల్డ్ వర్కర్లుగా గుర్తిస్తూ వారి యొక్క వేతనమును ఒక నెలకు రూ.15,000/-లుగా (అక్షరాలా పదిహేను వేల రూపాయలు) పెంచుతూ మరియు పెరిగిన వేతనమునకు అయ్యే ఖర్చుకు సంబంధించిన అర్బన్ లోకల్ బాడీస్ యొక్క జనరల్ ఫండ్ నుండి భరించుటకు ఉత్తర్వులు జరీ చేసియున్నారు.

ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థలోని అన్ని సెక్షన్లలో 226 మంది వర్కర్లు UGD విభాగములలో పని చేయుచున్నారు. G.O.Rt.No.30, dt.18-01-2019 MA&UD (G1) Department ను అనుసరించి వీరికి నెలసరి రూ.12,000/-లు చెల్లించుటకు ఆమోదించడమైనది. పైన తెలిపిన G.O. ను అనుసరించి వీరిని సెమి స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించి నెలసరి రూ.15,000/-లు వేతనము చెల్లించినచో ఒక నెలకు అదనముగా అయ్యే ఖర్చు రూ.6,78,000/-లు మరియు ఒక సంవత్సరమునకు అదనముగా అయ్యే ఖర్చు రూ.81,36,000/-లు సదరు ఈ మొత్తమును జనరల్ ఫండ్ నుండి చెల్లించవలసి ఉన్నది.

కావున సదరు ఉత్తర్వుల మేరకు U.G.D నందు పని చేయుచున్న వర్కర్లను సెమి స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించి నెలసరి రూ.15,000/-లు వేతనము చెల్లించుటకును మరియు దీనికి అదనముగా అయ్యే ఖర్చును జనరల్ ఫండ్ నుండి చెల్లించుటకు అనుమతి కోరుచూ అదనపు మొత్తమునకు పరిపాలన ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.E11-107593/2019)

3/4- ది.03-10-2018వ తేదీన యం.యస్.ఆర్. రెసిడెన్సీ అను పేరు మీద RACHIS CONSTRUCTIONS, నున్న పంచాయితీ ఏరియా వారు మంచినీటి సరఫరా ట్యాప్ కనెక్షన్ కొరకు అర్జీ పెట్టియున్నారు. ఈ ఏరియా యన్.యస్.సి బోస్ నగర్ వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న రోడ్డులో మునిసిపల్ కార్పోరేషన్ పరిధి ప్రక్కన ఉన్నది. ఈ ఏరియా నందు వాటర్ పైప్ లైన్లు లేనందున కొత్తగా లైన్ వేసినచో అంచనా మొత్తములో 50 శాతము కాంట్రిబ్యూషన్ చేయుటకు అంగీకరించినారు మరియు ట్యాప్ కనెక్షన్ చార్జీలు క్రింద రూ.1,55,000/-లు కట్టగలవారమని తెలియజేసినారు.

పైన పేర్కొన్న ఏరియా యన్.యస్.సి బోస్ నగర్ వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న రోడ్డులో మునిసిపల్ కార్పోరేషన్ పరిధి ప్రక్కన నున్న గ్రామ పంచాయితీ నందు ఉన్నది. ఈ ఏరియా నందు పైన లైను వేయుటకు అంచనా మొత్తము రూ.6,00,000/- లలో 50% కాంట్రిబ్యూషన్ పద్ధతిపై మంజూరు తదుపరి కమీషనర్ గారి ఆమోదము పొంది తక్కువ టెండర్ వేసిన కాంట్రాక్టర్ కు వర్క్ ఆర్డర్ ఇచ్చియున్నారు. ఈ అంచనా పై 50 శాతము అనగా రూ.3,00,000/-లు D.D.No.SBI, 454582, Dt.21-11-2018న చెల్లించియున్నారు. కావున యన్.యస్.సి. బోస్ నగర్ వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న రోడ్డులో మంచినీటి సరఫరా పైప్ లైన్ వేయుటకు అగు అంచనా మొత్తము రూ.6,00,000/-లు అగుననియు అందు రూ.3,00,000/-లు చెల్లించినారని తెలియచేయుచు కౌన్సిల్ వారి అమోదమునకు లోబడి ముందుగా తీసుకున్న చర్య ర్యాటిపై చేయవలసినదిగా మరియు వారికి మీటర్ పద్ధతిపై కుళాయి కనెక్షన్ ఇచ్చుటకు ది.22-06-2019 తేదీన కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

అందుపై C.R.No.10, dt.22-06-2019 తేదీన తీర్మానము నందు కౌన్సిల్ వారు ఆఫీస్ రిమార్కులు కోరియున్నారు.

కావున పైన పేర్కొనబడిన యం.యస్.ఆర్. రెసిడెన్సీ విజయవాడ నగరపాలక సంస్థ 59వ డివిజన్ యన్.యస్.సి బోస్ నగర్ నందు గల ELSR ఎదురుగా గల రోడ్డు నందు కలదనియు అందు మెయిన్ రోడ్ మునిసిపల్ పరిధి లోను, క్రాస్ రోడ్డు పంచాయితీ పరిధి లోను కలదనియు తెలియజేయుచు 50% కాంట్రిబ్యూషన్ పద్ధతిపై మంచినీటి పైపు లైను వేయుటకు రూ.6,00,000.00 లు మంజూరు మరియు ట్యాప్ డొనేషన్ రూ.1,55,000/-లు కట్టిన తరువాత రెసిడెన్సీ మీటర్ పద్ధతిపై యం.యస్.ఆర్. రెసిడెన్సీ వారికి మంచినీటి కుళాయి కనెక్షన్ ఇచ్చుటకు అనుమతి కోరడమైనది.

కౌన్సిల్ వారి అమోదమునకు ఉంచడమైనది.

(E11-139419/2018)

4/5- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు యు.జి.డి. పైప్ లైన్లు వేయుట వలన మరియు వర్షపు నీటి నిల్వ వలన అక్కడక్కడ గుంటలు ఏర్పడి దెబ్బతిని ఉన్నందువలన పాదచారులకు మరియు వాహనదారులకు అసౌకర్యం కలుగుచున్నది. ఇందుకుగాను ప్రధాన రహదారులను వెడల్పు చేసి పునర్నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. దీనిపై విజయవాడ పశ్చిమ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు మరియి గౌరవ దేవాదాయ శాఖా మాత్యులు పర్యటించి ప్రధాన రహదారులను వెడల్పు చేయు పనులను చేపట్టవలసినదిగా కోరియున్నారు. మరియు రహదారులను రోడ్డుకు ఇరుప్రక్కల ఉన్న సైడ్ డ్రెయిన్ వరకు వెడల్పు చేసి సైడ్ మార్జిన్లను, పెవర్ బ్లాక్స్ తో నిర్మించవలసినదిగా కోరియున్నారు. మరియు పాదచారులకు ఫుట్ పాత్ లాగా ఉపయోగపడుతుంది మరియు సర్కిల్-1 పరిధిలో ఎక్కువ కొండ ప్రాంతము ప్రక్కన రైల్వే ట్రాక్స్ ఉండుట వలన భారీ వర్షాలు వచ్చినప్పుడు కొండ ప్రాంతము లోని నీరు రైల్వే ట్రాక్ క్రింద నుండి గాంధి హిల్ వద్ద ఉన్న పురాతనమైన బాక్స్ కల్వర్ట్ (235 మీటర్) ద్వారా వెళ్తుంది. ఈ బాక్స్ కల్వర్ట్ పూడిపోయినందువలన ఆ నీటిని కృష్ణా ఈస్ట్ కెనాల్ లోనికి మళ్ళించుటకు ప్రస్తుతము గాంధీజీ హై స్కూలు వద్ద ఆగివోయిన స్ట్రాం వాటర్ డ్రెన్ పూర్తి చేయవలసియున్నది.

కావున పైన తెలిపిన పనులకు అంచనాలను తయారుచేయుట జరిగినది. అందులకు అగు వ్యయము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి బడ్జెట్ నందు విజయవాడ నగరపాలక సంస్థ మౌళిక సదుపాయములు అభివృద్ధి పరుచుట కొరకు కేటాయించిన రూ.50.00 కోట్ల నిధుల నుండి Head of Account : **2217-05-191-11-07-310-319** నందు చేపట్టుటకు ప్రతిపాదనలను ప్రభుత్వము వారి ఆమోదము కొరకు పంపవలసి ఉన్నందున ముందుగా కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| Sl.No | Name of the work | Estimate Amount in Rupees |
|---|---|---|
| 1 | Improvements to the Road and Construction of CC drains to R.R. Apparao Street from Amma hotel to Main bazaar Road in 39th division In circle-I area. Rc.E6-123313/2019 | 62,36,000 |
| 2 | Laying of 1200mm dia RCC pipe lines in two rows in BRP road from KG market junction to Krishna left main canal including gap connection at Electrical substation (near DP station) for diversion of storm water. Rc.E6.125557/2019 | 1,31,00,000 |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియంబులను కౌన్సిలు వారి ముందు ఉంచటమైనది.

(Rc.E6-123860/2019)

5/6- సర్క్యులర్ Roc.No.11021/102/2019/J1, dt.16.07.2019. ప్రకారము DMA వారు Surplus ఉపాధ్యాయులను పని విభజనల ద్వారా అవసరమైన పాఠశాలలో నియమించుట ద్వారా అత్యున్నతమైన ప్రమాణాలను పెంపొందించుటకు కొన్ని సూచనలు మరియు నియమాలు ఇవ్వడమైనది.

G.O.Ms.No.210 యొక్క సూచనలు ఆధారము చేసుకొని Surplus టీచర్స్ ను గుర్తించి. అవసరత ఉన్న చోట సర్దుబాటు చేయటమైనది.

పై విధముగా సర్దుబాట్లు జరిగిన పిదప ఈ క్రింది తెలిపిన విధముగా విద్యా వాలంటీర్లు యొక్క అవసరతలను వివిధ హెచ్.యం.లు వారి పాఠశాల అవసరానికి తగిన విధముగా ఎంతమంది కావాలో రిపోర్ట్ ద్వారా తెలిపినారు.

| | |
|---|---|
| ప్రాధమిక పాఠశాలలకు 129 నంబర్లు x రూ.5000/- నెలకు | = రూ.6,45,000/- |
| 9 నెలలకు x 6,45,000 | =రూ.58,05,000/- |
| ప్రాధమికోన్నత పాఠశాలలకు 20 నంబర్లు x రూ.7000/- నెలకు | = రూ.1,40,000/- |
| 9 నెలలకు x 1,40,000 | = రూ.12,60,000/- |
| ఉన్నత పాఠశాలలో 85 నంబర్లు x రూ. 8000/- నెలకు | = రూ., 6, 80,000/- |
| 9 నెలలకు x 6, 80,000 | = రూ. 61, 20,000/- |
| **మొత్తము ఖర్చు** | **= రూ.1,31,85,000/-** |

కావున పై తెలుపబడిన ప్రతిపాధనలు మరియు షుమారుగా వేసిన అంచనా విలువలు కౌన్సిల్ వారి ఆమోదము కొరకై కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.K2-127474/18)

6/7- శ్రీమతి బి.ఉషారాణి యస్.ఏ. (ఇంగ్లీష్) A.K.T.P. MC HIGH School, విజయవాడ నగరపాలక సంస్థ, కృష్ణా జిల్లా నందు 2012 నుండి స్కూల్ అసిస్టెంట్ టీచర్ గా పనిచేయుచున్నారు.

వారి తల్లిదడ్రులు తెనాలిలో నివసించుచున్నారు. వారు వృద్దులు మరియు క్రిటికల్ ఇల్ నెస్ న్యూరోపతి (దీర్ఘకాలికమయిన వ్యాధి మరియు దైనందిన కార్యకలాపములు నిర్వహించుకొన లేకపోవుట) మరియు కీళ్ళకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుచున్నారు. వారి బాగోగులు చూడవలసిన బాధ్యత వారిపై యున్నది. వారి తల్లిదండ్రులకు వారి సేవలు అత్యవసరమై యున్నవి. ప్రస్తుతము వారు, వారి తల్లిదండ్రులకు దూరముగా పనిచేయవలసి వస్తుంది.

కావున తమరు వారి యందు దయ ఉంచి వారి తల్లిదండ్రుల బాగోగులు మరియు ఆరోగ్య రక్షణ బాధ్యతలు నిర్వర్తించుచూ ఉద్యోగం చేసుకొనుటకు వీలుగా గుంటూరు జిల్లా, తెనాలి మునిసిపాలిటీ లోనికి బదిలీ ఉత్తర్వులు యిప్పించవలసినదిగా తమ ఘనతను గూర్చి మిక్కిలిగా ప్రార్థించుచున్నారు.

కావున వారిని విజయవాడ నగరపాలక సంస్థ నుండి మెడికల్ కేసు నిబంధనలకు అనుగుణంగా బదిలీ చేయుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీ చేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.K2-132241/19)

7/8- శ్రీ అబ్దుల్ హకీమ్, యస్.జి.టి. యం.పి.పి. ఉర్దూ పాఠశాల, జింకలపాలెం, గంపలగూడెం మండలం, కృష్ణా జిల్లా నందు 01.08.2017 నుండి సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్నారు.

వారికి 6 సంవత్సరములు, 2 సం.ల 5 నెలలు, 11 నెలల వయస్సు కలిగిన ముగ్గురు పిల్లలు ఉన్నారు. 73 సం.ల వయస్సు కల్గిన వారి తల్లి గారు గుండె మరియు మధుమేహ వ్యాధి, మోకాళ్ళ నొప్పితో బాధపడుతూ రెగ్యులర్ గా విజయవాడలో గల డాక్టర్ల పర్యవేక్షణలో వైద్యం పొందుచున్నారు. మరియు వృద్ధులైన వారి కుటుంబ పెద్దలు వారిపై ఆధారపడి జీవించుచున్నారు. విజయవాడలో వారి కుటుంబ సభ్యులు గల ప్రాంతమునకు, వారు పనిచేయు ప్రాంతమునకు షుమారు 85 కి.మీ. దూరము ఉన్నది. వారు ప్రతిరోజు 85 కి.మీ. ప్రయాణము చేసి వెళ్ళి వచ్చుట వలన శారీరకంగా అలసట చెంది అనారోగ్య బారిన పడుచున్నారు. వారి భార్య మరియు పిల్లల ఆరోగ్య పరిరక్షణ కూడా చేసుకోవలసియున్నది. వారి పిల్లల ఆలనా,పాలనా మరియు వారి అమ్మగారి అనారోగ్య సమస్యల దృష్ట్యా, వైద్య సదుపాయము కొరకు ఆమెకు వారి యొక్క సేవల నిమిత్తము వారు విజయవాడలో ఉండవలసిన అవసరము ఉన్నది.

కావున వారిని గంపలగూడెం మండలం నుండి విజయవాడ నగరపాలక సంస్థకు మెడికల్ కేసు నిబంధనలకు అనుగుణంగా బదిలీ చేయుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీ చేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.K2-132241/19)

8/9- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని 19 వ డివిజన్ నందు కోపెలమూడి వారి వీధి నందలి పురాతనమైన భూగర్భ డ్రైనేజి పైపు లైను సరిగా పని చేయని కారణంగా పాత లైను స్థానంలో నూతనముగా భూగర్భ డ్రైనేజి నిర్మాణము చేయుట జరిగినది. సదరు నిర్మాణము పూర్తి అయిన పిదప ప్రస్తుతము కురుస్తున్న వర్షముల వలన పైపు లైను కోసం త్రవ్విన ట్రెంచ్ మొత్తము కుంగిపోయి పాదచారులు సదరు రోడ్డు నందు వెళ్ళుటకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ విషయమును విజయవాడ సెంట్రల్ MLA

గౌ. శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు రోడ్డును పరిశీలించి రోడ్డును సత్వరమే పునర్నిర్మించ వలసినదిగా కోరినారు.

కావున పైన తెలిపిన రహదారిని అభివృద్ధి పరచుటకు అంచనాలు తయారు చేయుట జరిగినది. ఈ పనికి అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

| S. No. | Name of Work | Est. Amount in Rupees |
|---|---|---|
| 1 | Providing CC Road and Drains to kovelamoodi vari street from Eluru road to Kaleswara Rao Road in 19th Division. | 70,41,000 |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియంబులను కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.E11-127960/2019)

9/10- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని 52వ డివిజన్ నందు సాగి హనుమంతరావు మరియు సిద్దార్ద నగర్ మెయిన్ రోడ్లు ప్రస్తుతము రబ్బిషు రోడ్లుగా ఉన్నవి. ప్రస్తుతము కురుస్తున్న వర్షముల వలన రోడ్లు వర్షపు నీటితో బురదమయంగా ఉండుటవలన పాదచారులు మరియు వాహనదారులు సదరు రోడ్డు నందు వెళ్ళుటకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ విషయమును విజయవాడ సెంట్రల్ MLA గౌ. శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు సదరు రోడ్లను పరిశీలించి సత్వరమే తారు రోడ్లను వేయవలసినదిగా కోరినారు.

కావున పైన తెలిపిన రోడ్లకు హాట్ మిక్స్ ద్వారా తారు రోడ్లు వేసి అభివృద్ధి పరచుటకు అంచనాలు తయారు చేయుట జరిగినది. ఈ పనికి అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

| S. No. | Name of Work | Est. Amount in Rupees |
|---|---|---|
| 1 | Providing BT Road with Hot mix process to Saagi Hanumantharao Road, Siddhartha Nagar Main road & Internal roads in 52nd Division. | 82,67,000 |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియంబులను కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.E11-127958/2019)

10/11- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు రోజు వారీ కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుచున్న65 మంది కాంట్రాక్టు డ్రైవర్లు S.C.R నెం.655, ది.19-02-2019 ప్రకారముగా చెత్త తరలించు శానిటేషన్ వాహనాలకు అనగా బిగ్ టిప్పర్లు, స్మాల్ టిప్పర్లు మరియు డంపర్ ప్లేసర్లు మొదలగు వాహనములపై పని చేయుచున్నారు. వారి యొక్క కాలపరిమితి ది.18.09.2019 నాటికి ముగియుచున్నది. కావున ఈ 65 మంది కాంట్రాక్టు డ్రైవర్లను 195 రోజుల కాలంపాటు అనగా ది.19-09-2019 నుండి ది.31-03-2020 వరకు వినియోగించుటకు వేతనాలు చెల్లించుటకు అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | ది.19-09-2019 నుండి ది.31-03-2020 వరకు | నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | డ్రైవర్లు(65) | 65 X 195 రోజులు = 12675 పని దినములు | రూ.550/-లు రోజునకు | 69,71,250.00 |
| | | | | **69,71,250.00** |
| Add ఇయస్ఐ @ 3.25 % | | | | 2,26,566.00 |
| Add ప్రావిడెంటు ఫండ్ @ 13.00% | | | | 9,06,263.00 |
| కాంట్రాక్టు కమిషన్ @ 5% | | | | 3,48,563.00 |
| మొత్తము | | | | 84,52,642.00 |
| **లేక మొత్తము** | | | | **84,52,700.00** |

కావున పైన పేర్కొనబడిన 65 మంది కాంట్రాక్టు డ్రైవర్ల యొక్క వేతనాల కొరకు తయారు చేసిన అంచనా వ్యయం రూ.84,52,700/-లు మంజూరు చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ మరియు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి. వి2-127657/19)

11/12- విజయవాడ నగరపాలక సంస్థ డా. కె.ఎల్.రావు హెడ్ వాటర్ వర్క్స్, 10 యం.జి.డి. ప్లాంట్, రామలింగేశ్వర్ నగర్ మరియు సర్కిల్-1, సర్కిల్-2 మరియు సర్కిల్-3 పరిధిలోని 56 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంపు సెట్లు దగ్గర వాటర్ SCADA సిస్టం, M/s. ఎప్ట్రానిక్స్ సిస్టం (ప్రైవేటు) లిమిటెడ్, విజయవాడ వారిచే నిర్వహించుట జరుగుచున్నది. వారి నిర్వహణ సంవత్సర కాలపరిమితి ది.01-12-2018 నుండి ది.30-09-2019తో ముగియనున్నది. కావున సదరు SCADA సిస్టం నిర్వహణను కొనసాగించవలసిన ఆవశ్యకత ఉన్నది.

సదరు మంచినీటి సరఫరాలో వాటరు SCADA సిస్టం మన రాష్ట్రములోనే మొదటగా విజయవాడ నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసి విజయవంతముగా 2010 సంవత్సరము నుండి వాటర్ SCADA సిస్టం కొనసాగుచున్నది. ఈ పద్ధతి వలన హెడ్ వాటర్ వర్క్స్ లోని కంట్రోల్ రూమ్ నుండి ఆన్ లైన్ ద్వారా హెడ్ వాటర్ వర్క్స్ నందు గల నాలుగు ప్లాంట్స్ (5 MGD, 8 MGD, 11 MGD మరియు 16 MGD) మరియు 10 MGD ప్లాంటు

రామలింగేశ్వరనగర్ మరియు 56 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంప్ సెట్స్ దగ్గర మరియు సర్కిల్-1, సర్కిల్-2, సర్కిల్-3 రిజర్వాయర్లకు సంబంధించిన మంచినీటి సరఫరాను పర్యవేక్షించుటకు, మంచినీరు వృధాను నివారించుటకు వీలు కలుగుచున్నది. విపత్తు సమయములలో మంచినీటి సరఫరా నిర్వహణకు ఈ పద్ధతి చాలా ఉపయోగపడుచున్నది. కావున వాటర్ SCADA సిస్టం నిర్వహణ కొనసాగించవలసిన ఆవశ్యకత ఉన్నది.

సదరు వాటర్ SCADA సిస్టంను 12 నెలల కాలమునకు అనగా ది.01-10-2019 నుండి ది.30-09-2020 వరకు నిర్వహించుటకు నిర్వహణ చార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.57,03,000/-లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పని ఖర్చును 2019-20 బడ్జెట్ వాటర్ సప్లై నిర్వహణ నిమిత్తము కేటాయించిన జనరల్ ఫండ్ నుండి చేపట్టుటకు వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.E6-128023/2019)

12/13- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ ప్రజలకు అందించుచున్న సేవలపై ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించు నిమిత్తము ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయటమైనది. అందు సోషల్ మీడియా అయినటువంటి వాట్స్ అప్, టెలిగ్రాం, ఫేస్ బుక్ మొదలైన మార్గాల ద్వారా అందిన ఫిర్యాదులను ఆయా శాఖల సిబ్బందికి చేరవేయటం, పరిష్కార స్థితిని సమీక్షిస్తూ పరిష్కరించబడిన వాటిని తిరిగి ఫిర్యాదుదారులకు సమాచారమును అందచేయుటకు 8 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను కమీషనరు గారి ఆదేశాలనుసారము 2 షిఫ్టులలో తాత్కాలికముగా నియమించటమైనది.

కమాండ్ కంట్రోల్ యొక్క సమర్థవంతమైన పని తీరు మరియు సేవలను బలోపేతం చేయడానికి కొంతమంది సాంకేతిక సిబ్బంది అవసరమైనందున సదరు తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనరు గారు ఆదేశించటమైనది.

అందుపై ఈ క్రింద చూపబడిన సిబ్బంది ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.151 ఫైనాన్సు (HR-1-Plg & Policy) విభాగం ది.08-08-2016 వారికి చెల్లించాల్సిన జీతాలు వివరముల పట్టిక ఈ క్రింద విధముగా కౌన్సిల్ వారి పరిశీలనార్ధము సమర్పించటమైనది.

1. **<u>అవసరమైన సిబ్బంది</u>:**

| | | |
|---|---|---|
| 1) టీమ్ లీడ్ | : | 2 సంఖ్యలు |
| 2) టెక్నికల్ ఆపరేటర్లు | : | 2 సంఖ్యలు |
| 3) నెట్ వర్క్ ఇంజనీర్ | : | 1 సంఖ్య |
| | | --------------- |
| | | 5 సంఖ్యలు |
| | | --------------- |

2. <u>ఒక సంవత్సరమునకు చెల్లించవలసిన జీతముల మొత్తము</u>:

| Sl. No. | Resource Description | No. of Resources | Payable per person per month in Rs. | Payable per person per annum in Rs. | Reference |
|---|---|---|---|---|---|
| 1 | టెక్నికల్ ఆపరేటర్లు | 2 | 17,500 | 4,20,000 | G.O.Ms.No.151 Finance (HR-1 – Plg.&Policy) Department, dt.08-08-2016. |
| 2 | నెట్ వర్క్ ఇంజనీర్ | 1 | 25,000 | 3,00,000 | ప్రస్తుతము వ్యవహారికములో ఉన్న మార్కెట్ ధర |
| 3 | టీమ్ లీడర్స్ | 2 | 25,000 | 6,00,000 | పై విధముగా |
| మొత్తము = | | | | 13,20,000 | |
| ESI (3.95%), APCFSS + ఏజెన్సీ ఛార్జెస్ (16%), సేవా పన్ను (18%), రూ.4,88,159/-లు | | | | | |
| మొత్తము = | | | | 18,08,159/- | |

కావున కమాండ్ కంట్రోల్ సెంటర్ యొక్క సమర్ధవంతమైన పని తీరు మరియు సేవలను బలోపేతం చేయడానికి పై తెలిపిన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిపై APCFSS ద్వారా ఒక సంవత్సర కాలమునకు నియమించుటకు గానున్ను, మరియు సదరు సిబ్బందికి చెల్లించవలసిన జీతము మొత్తము రూ.18,08,159/-లను APCFSS, ఇబ్రహీంపట్నం ద్వారా నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc. AC (Projects) No.127433/2019)

13/14- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని STP.పార్క్, H.B. కాలనీ నందు ల్యాండ్ స్కేప్ (సాఫ్ట్ స్కేప్ & హార్డ్ స్కేప్) గా అభివృద్ధి పరుచుటకు అంచనాలు తయారుచేయుట జరిగినది. అందులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount in Rupees |
|---|---|---|
| 1 | Development of Landscape (Soft scape & Hard scape) works in STP park (1.02 Ac), H.B.Colony Vijayawada. | 52,00,000 |

పైన తెలిపిన అంచనాకు పరిపాలనా ఆమోదము కోరుచూ టెండరు పిలుచుటకు వ్రాసిన ప్రియంబులును కౌన్సిలు వారి ముందు ఉంచటమైనది.
(Rc.PD-III-128028/2019)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

తేది: 16-08-2019

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు - కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

***

ది.08-08-2019 గురువారం సాయంత్రం గం.04.30 ని.లకు జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు : అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.08-08-2019 గురువారం సాయంత్రం గం.04-30 ని.లకు జరిగిన**
**కౌన్సిల్ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/2 | ఆమోదించడమైనది. |
| 2/3 | ఆమోదించడమైనది. |
| 3/4 | ఈ అంశమునకు సంబంధించిన Act / Bye-Laws మరియు గతములో ఏమైనా preceding cases ఉన్నచో సదరు అంశములతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 4/5 | ఆమోదించడమైనది. |
| 5/6 | ఆమోదించడమైనది. |
| 6/7 | ఆమోదించడమైనది. |
| 7/8 | ఆమోదించడమైనది. |
| 8/9 | ఆమోదించడమైనది. |
| 9/10 | ఆమోదించడమైనది. |
| 10/11 | ఆమోదించడమైనది. |
| 11/12 | వాయిదా వేయడమైనది. |
| 12/13 | ఆమోదించడమైనది. |
| 13/14 | ఆమోదించడమైనది. |

సం./- జి.చంద్రయ్య,
సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- ఎ.ఎండి. ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.